## ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు


మార రమేశ్


అంజన్ కుమార్


రజినీకాంత్

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 4: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు పెద్దపల్లి జిల్లా నుంచి ముగ్గురు ఎంపికయారు. బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు మార రమేశ్ ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డును అందుకునేందుకు హైదరాబాద్ వెళ్లనున్నారు. స్కూల్ అసిస్టెంట్(సాంఘిక శాస్త్రం) బోధించే రమేశ్ రాష్ట్ర రీసోర్స్ పర్సన్‌గా, జిల్లా రిసోర్స్ పర్సన్‌గా వివిధ రకాల మాడ్యూల్స్ తయారీలో భాగస్వాములు కావడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు దీక్ష పోర్టల్, ఐఎఫ్‌బీ ప్యానల్‌లకు డిజిటల్ కంటెంట్ తయారు చేయడంలో కీలక భూమిక పోషించారు. టీ శాట్ చానల్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా బ్రిడ్జి కోర్సులో డిజిటల్ తరగతులను బోధించడం, పదో తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికల రూపకల్పనలో సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాలను తయారు చేయడంలో కీలక భూమిక పోషించినందుకుగాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సురేందర్‌కుమార్ అభినందించారు.

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అంజన్‌కుమార్**

జ్యోతినగర్, సెప్టెంబర్ 4: ఎన్టీపీసీ టీటీఎస్ జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌లో సైన్స్ టీచర్ గుల్ల అంజన్‌కుమార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపియ్యారు. ఉపాధ్యాయుడిగా అంజన్‌కుమార్ సర్వీస్‌లో బోధనే ప్రతిరూపంగా విద్యార్థులకు నైపుణ్యత కలిగిన బోధన, కొత్త మెలకలతో కూడి బోధన అమలు, గతంలో సంచార ప్రయోగశాల ద్వారా పెద్దపల్లి జిల్లాలోని 102 హైస్కూళ్లలో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఎగ్జిబిట్స్ మోడల్స్ ఇచ్చి ప్రయోగాలను నిర్వహించారు. అంజన్‌కుమార్ అంకిత భావాన్ని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర సాయి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది.

**మడక వాసికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు**

ఓదెల, సెప్టెంబర్ 4: మడక గ్రామానికి చెందిన ప్రభుత్వ చిత్ర కళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికయ్యారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు వివిధ డ్రాయింగ్, పెయింటింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బహుమతులు గెలుపొందడంలో రజినీకాంత్ కృషి చేశారు. మైక్రో ఆర్ట్, ట్రైబల్ ఆర్ట్‌లో విద్యార్థుల ఉన్నతికి, జాతీయ స్థాయిలో రీడ్ ఇండియా సెలబ్రేషన్‌లో ఏటా 10 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా ప్రోత్సహిస్తున్నందుకు గాను ఈ అవార్డు దక్కినట్లు పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు 42 మంది ఎంపిక

### - నేడు కలెక్టరేట్‌లో సన్మానం.. డీఈవో డి. మాధవి

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 4 : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు 42 మంది ఎంపికైనట్లు డీఈవో డీ మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులను గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించే వేడుకల్లో సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగే వేడుకలకు హాజరుకావాలని కోరారు.

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..**

కే సరస్వతి, వై. రాధాస్వామి, టీ అరుణ, డీ లక్ష్మి, సీహెచ్ ఇజ్రాయోల్, ఎం దీనా, పీ మంజుల, ఎస్ అనురాధ, టీ శ్రీలక్ష్మి, డీ సుధారాణి, డీ వీరమల్లు, బీ పోచయ్య, ఆర్ నారాయణరావు, డీ వెంకటేశ్వర్లు, బీ జయప్రకాశ్, పీ శంకర్, జీ మల్లేశ్, జీ దేవేందర్, ఎస్ ప్రభాకర్‌రావు, వనపర్తి అంజయ్య, జే శ్రీవిష్ణు, ఎన్ కనుకయ్య, టీ అరుణ, కే వసంత, ఎస్ రఘుపతిరావు, తస్లీమ్ సుల్తానా, జీ శ్రీలత, ఎన్ సిద్ధిరాములు, కే వెంకటేశ్వర్లు, వీ త్రివేణి, ఎస్ పుష్పలత, బీ రజిత, డీ సంతోష్, ఎం సిద్ధయ్య, కే ప్రభాకర్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, అనిల్ ప్రసాద్, ఎం. రాజేశ్వరి, కే రాజేశ్వరి, కే పల్లవి, బీ రమేశ్, వీ లత ఎంపికయ్యారు.

## కోలిండియా స్థాయి లో రాణించాలి

రామగిరి, సెప్టెంబర్ 4 :కోలిండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 2024-25 వార్షిక క్రీడా పోటీలు బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ లో చెస్, క్యారమ్ పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు.














